# నిజం



మాచిరాజు కామేశ్వరరావు

"ప క్కింటి వెనక వాటాలోకి ఎవరో వచ్చారండీ." భర్తకు పప్పు వడ్డిస్తూ అంది కమల.

"నెయ్యి అరచెంచా చాలు" అన్నాడు రాజేశం.

"మొగుడూ, పెళ్ళాం, ఇద్దరు పిల్లలు కాబోలు." నెయ్యితో పాటు వేయించి ఉంచిన చల్ల మిరపకాయలు కంచంలో వేసింది.

"అప్పడాలు కూడా వేయించాల్సింది." చల్ల మిరపకాయలు కొరుకుతూ అన్నాడు రాజేశం.

"బాత్‌రూమ్‌లో స్నానం చేస్తుంటే సందడి వినిపించింది. మొగుడూ, పెళ్ళాలు ఒకటే కీచులాట!"

రాజేశంకి ఒళ్ళు మండింది. ఆ వాటాలో అంత క్రితం కొత్తగా పె ళ్ళయిన జంట ఉండేది. ఆడమ్ అండ్ ఈవుల్లా వా ళ్ళిద్దరూ అసలు తమ చుట్టూ మనుషులే లేనట్లు ప్రవర్తించేవారు. అతను సాయంత్రం ఆఫీసు నుంచి రాగానే ఇద్దరూ ఇంటికి తాళం పెట్టి చెట్టా పట్టాలు వేసుకుని ఎక్కడికో వెళ్ళిపోయేవారు. ఆ అమ్మాయి నడవలేని దానిలా భర్త భుజాల మీద తల ఆనించి నడిచేది. అతను ఆమె ఎక్కడ పడిపోతుందో అని భయపడుతున్న వాడిలా ఆమె నడుం చుట్టూ చెయ్యి బిగించి ఉంచేవాడు.

ఎవరితో మాట్లాడేవారు కాదు. అసలు వాళ్ళకి పరస్పరం మాట్లాడుకోడానికే రోజులో 24 గంటలూ సరిపోయేవి కావు. ఆమె వంట చేస్తుంటే అతను వం టింట్లోనే కబుర్లు చెబుతూ కూరలు తరిగేవాడు. ఆమె బట్టలు జాడిస్తూ ఉంటే అతను ఆరేసేవాడు. అతనికి తలంటి, చిన్న పిల్లవాడికి తుడిచినట్లుగా ఎండలో నిలబెట్టి తల తుడిచేది ఆమె! అతను ప్రతి సాయంత్రం వీధిలో కొన్న మల్లెదండ వీధిలోనే ఆమె తలలో ముడిచేవాడు. కాలనీలో ఆడా ళ్ళంతా ఆ జంటను గురించి కథలుగా చెప్పుకునేవారు!

"ఇ దెక్కడి చోద్యం? మాకూ పెళ్ళి ళ్ళయ్యాయి! అన్నీ ఇలా బట్టబయలు చేసుకోడమేనా?" అంటూ ఆశ్చర్యపోయేది ముందు వాటా ముక్తేశ్వరి.

"హవ్వ! పిల్ల లున్నారు, ఆడా ళ్ళున్నారన్న ఇంగితమే లేదు!" దవడలు నొక్కుకునేది ప క్కింటి పరమేశ్వరి.

"అసలు అంత సిగ్గు లేకుండా ఎలా ఉంటారు బాబూ!" కలగజేసుకునేది కమల.

అసలు వా ళ్ళెప్పుడూ దెబ్బలాడుకోకుండా ఎలా ఉండగలుగుతున్నారు అనేదే ఆ అందరికీ అర్థం కాని మిస్టరీ.

పైకి వాళ్ళను ఏ మనుకున్నా మొగుళ్ళను మాత్రం "వాళ్ళని చూసి బుద్ధి తెచ్చుకోండి! అతనిలా పె ళ్ళయిన ఇన్నేళ్ళల్లో ఒక్క రో జయినా భార్యను చూసుకున్నారా?" దెప్పి పొడిచేవాళ్ళే అందరూ.

వాళ్ళ పోట్లాట చూడ లన్న కోరిక ఆ కాలనీ ఆడవాళ్ళకు తీరే అవకాశం లేకుండా ట్రాన్స్‌ఫర్ రావడంతో హైదరాబాద్ వెళ్ళిపోయిందా జంట

నెల్లాళ్ళుగా ఆ రెండు గదుల వెనక వాటా ఖాళీగా ఉండటం అనంతపురం చరిత్రలో ఆశ్చర్యకర సంఘటన!

దసరా సెలవులకి రాజేశం కుటుంబం రాజమండ్రి వెళ్ళి రాత్రే తిరిగి వచ్చింది! పొద్దున్నే కుళాయి దగ్గిర నీళ్ళు పడుతూ ప క్కింట్లో కొత్తగా చేరిన మొగుడూ పెళ్ళాలను చూసింది కమల. వంటింట్లో వంట చేస్తూ పిల్ల లిద్దరినీ చూసింది. స్నానం చేస్తూ మొగుడూ పెళ్ళాల కీచులాట వింది.

"మీ ఆడాళ్ళ కిదేం రోగమో అర్థం కాదు! పక్క వాళ్ళు పోట్లాడుకోకపోయినా వింతే! పోట్లాడుకున్నా విచిత్రమే!" పెరుగు కలిపేసుకున్నాడు రాజేశం.

అతను రాత్రి భోజనం చేస్తున్నప్పుడు ప క్కింటి కుటుంబం గురించి మరికొన్ని విశేషాలు చెప్పింది కమల. "అతనూ, ఆవిడా రోజూ పోట్లాడుకుంటారట. ఆవిడ పిల్లల్ని చావబాదేస్తుందట! వాళ్ళది గుంటూరు జిల్లాట! అతనికి బాంకీలో ఉద్యోగంట!"

"వాళ్ళ సంగతులన్నీ మనకి ఎందుకు చెప్పు?" చిరాకు పడ్డాడు రాజేశం.

"ఇరుగూ పొరుగూ అయ్యాక ఒకరి సంగతులు ఒకరికి అక్కరలే దనుకుంటే ఎలా?"

"అన్నీ "ట"లే కదా! ఇందులో ఎన్ని నిజాలు?"

"కల్పించుకుని అబద్ధాలు ఎవరు చెబుతారు లెద్దురూ? అయినా నాకు బాత్‌రూమ్‌లోకి వాళ్ళ కీచులాట వినిపించిందిగా!"

"ఏం వినిపించింది?"

"మాటలు స్పష్టంగా వినిపించకపోయినా

"చిత్రమగు లోక మొక పెద్ద సంతయు సుమ్మి" అన్నారు మన పెద్దలు. వారు వక్కాణించినట్లుగానే ఈ విచిత్ర విశ్వంలో వింతలు, విశేషాలకు కొదువ లేదు. అయితే పోర్చుగల్‌కు చెందిన జావో పెడ్రో అనే మహానుభావుడు, రివేజ్ అనే ముద్దుగుమ్మ తమ పెళ్ళి కేకులో జరగాలని భీష్మించి కూర్చున్నారట. చేసేది లేక అమ్మాయి తండ్రి స్వతహాగా అదే వృత్తి గల వా డవటం చేత, తన సహచరులతో నెల రోజుల శ్రమించి నాలుగు అంతస్తుల మేడ లాంటి ఒక పెద్ద కేకును తయారు చేశాడు. దీని తయారీకి 1200 గ్రుడ్లు, 200 కిలోల చక్కెర, 1000 కిలోల పిండి, 1000 కిలోల పండ్లు, 1000 లీటర్ల ఇతర రసాయనాలు అవసర మయ్యాయి. దీనిలో వంద మంది అతిథులు కూడా హాజరయ్యారు.

'అన్వేషి' [హైదరాబాదు]

పిల్లలిద్దరూ తండ్రి చేయి గట్టిగా పట్టుకుని "వద్దు డాడీ! ప్లీజ్ డాడీ!" పెద్దగా ఏడుస్తున్నారు. అతను వాళ్ళను విదిలించుకుని పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ వెళ్ళిపోయాడు.

"డాడీని ఆపు మమ్మీ - వెళ్ళిపోతున్నారు మమ్మీ!" ఏడుస్తూనే ఇంట్లోకి పరిగెత్తారు పిల్లలు. ఆవిడ ఇవతలకు రానే లేదు.

కిటికీ లోంచి జరిగిం దంతా చూసింది కమల. "పెళ్ళాం పిల్లల్ని విడిపించి మూర్ఖంగా వెళ్ళిన మనిషి బాగుపడడు!" ఎంగిలి కంచం తీస్తూ ప్లేటు మార్చింది.

"ఆడదానికి ఇంట్లో సవా లక్ష పనులు - అర్థం చేసుకునే మగా ళ్ళెందరు?" సింకులో ఎంగిలి కంచం పారేసి వచ్చింది.

"అవి ఎవరికి?" ఒక గిన్నెలో కూర, ఒక గిన్నెలో సాంబారు సర్దుతూన్న భార్యను అడిగాడు రాజేశం.

"వాళ్ళకే! ఈ భాగోతంతో పాపం ఆవిడ ఎం కేం చేసి ఉంటుంది? మరో అరగంటలో పిల్లలు ఆక లంటూ పీక్కు తిన్నరూ?" గోడ మీంచి "బాబూ శ్రవణ్, ఈ కారియర్ మీ మమ్మీ కివ్వమ్మా?" అని కేరియర్ అందించింది కమల.

సాయంత్రం ఆఫీసు నుంచి వస్తూ, చిన్నప్పటి ఫ్రెండ్ కనిపిస్తే సప్తగిరి హోటల్‌లో కాఫీ తాగి ఇవతలకు వస్తున్నాడు రాజేశం. హోటల్ మెట్ల మీద అతను కనిపించాడు.

"అరె, మీరు ఊరు నుంచి వచ్చేశారా?" అప్రయత్నంగా అడిగేశాడు రాజేశం.




అతను రాజేశాన్ని ప క్కింటి శాస్త్రిగా గుర్తించి - "అసలు నేను ఊరు వెళ్ళందే?" అన్నాడు ఆశ్చర్యంగా.

"పొద్దున్న చేతిలో సూట్‌కేస్‌తో వెళుతూంటే" నసిగేశాడు రాజేశం.

"అదా! వి.సి.పి. మన కాలనీ ప్రకాశ్ షాపులోదే. నిన్న ఆదివారం అని తెచ్చాను. పదకొండు గంటల దాకా టైం ఉంది కదా అని, అప్పుడు మా మిసెస్‌ని తీసుకెళ్ళి ఇవ్వమన్నాను. తను నడుం నొప్పి వెళ్ళ లేనంది. నేనే వెళ్ళి ఇచ్చేశాను. పిల్లలకు బళ్ళు లేవు కదా - ఇంకా ఉంచమని గోల." నవ్వేశాడు అతను.

రాజేశం ఎందుకు సిగ్గు పడుతున్నాడో అర్థం కాక - "మళ్ళీ కలుద్దాం, మాస్టారూ!" అని చేయి నొక్కి హోటల్లోకి వెళ్ళిపోయాడు అతను.

ఆ రాత్రి రాజేశం కంచంలో వేడి వేడి చపాతీ వేస్తూ, "ఈ సంగతి తెలుసా? అతను సిగ్గు లేకుండా సాయంత్రానికే తిరిగి వచ్చేశాడు! బట్టలు తీస్తూ ఇందాకే పెరట్లో కాళ్ళు కడుక్కుంటున్న అతడిని చూశాను. అయినా ఇలా వీధిన పడి ఎలా గొడవ పడతారో కొందరు." చెప్పుకు పోతోంది కమల.

ఆమె తృప్తి కోసం ఊ కొడుతున్నాడు రాజేశం.

★

ప్రయాణాలు. వృథా ఖర్చులు. స్వజనులతో విరోధాలు. సంసారంలో ఉత్సాహం తక్కువ. భార్యా పుత్రులకు అనారోగ్యం. ఖర్చులు. అప్పులు వల్ల ఖర్చులు. కోర్టు పనులలో ఇబ్బందులు. ఉద్యోగాలు అనుకూలించవు. వ్యాపారాలు కొంతవరకు కలిసివస్తాయి. 10, 11 తేదీలు కలిసివస్తాయి. లాభం, కీర్తి వస్తాయి.

స్త్రీలకు మిత్రులవల్ల ఆదాయం. ఉద్యోగ వ్యాపారాలు లాభించవు. విద్యార్థులు విద్యా విషయాలలో విజయం సాధిస్తారు. ధన విషయంలో ఖర్చులు ఎక్కువ.

## వృశ్చికం

స్వస్థాన ప్రాప్తి. యత్నకార్య సిద్ధి. సౌఖ్యం. మనశ్శాంతి. కీర్తి, ఐశ్వర్యం. ధన లాభం. గృహ లాభం. వ్యాపారాలలో అకారణ విరోధాలు, కష్టాలు. ఉద్యోగాలు మంచి అనుకూలంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, వ్యాజ్యాలు అనుకూలించవు. అప్పులు ఖర్చు చేయిస్తాయి. రాజకీయాలు కలిసివస్తాయి. ఖర్చులు తగ్గించాలి. 5, 6, తేదీలు అనుకూలిస్తాయి. వస్త్ర లాభం.

స్త్రీలకు ఆదాయం బాగుంటుంది. ఉద్యోగాలు, రాజకీయాలు, సాంఘిక సేవలు కీర్తి ప్రతిష్ఠలను ఆదాయాన్ని కలిగిస్తాయి. విద్యార్థులు డబ్బుకు ఇబ్బంది పడరు. విద్య విషయంలో నష్టాలు, కష్టాలు.

## ధనుస్సు

అన్నదమ్ములు, పుత్రులు, బంధువులవల్ల చికాకులు. ఇబ్బందులు. శత్రువులు, భార్యా బిడ్డలు కష్టాన్ని కలిగిస్తారు. దొంగలు, అగ్ని అధికారులవల్ల భయం. వ్యాపారాలు అనుకూలిస్తాయి. స్నేహితులవల్ల ధన నష్టం, కష్టం. ఉద్యోగాలు చికాకు పెడతాయి. దేశ సంచారం, ధన నాశనం. 8, 9 తేదీలు అనుకూలం. వస్త్ర లాభం. సౌఖ్యం.

స్త్రీలకు విచారం. అకారణ కలహాలు. కుటుంబంలో ప్రయాస. ఉద్యోగ వ్యాపారాల్లో అనుకూలం. శ్రమ తప్పదు. విద్యార్థులకు అదృష్టం బాగుంటుంది. విజయం సాధిస్తారు. డబ్బు విషయంలో అసంతృప్తి.

## మకరం

మనస్సుకు సంతోషం. వస్త్ర లాభం. ధన లాభం. కోర్టు వ్యవహారాలు, అప్పుల పరిష్కారాలు అనుకూలిస్తాయి. పూజలు ఎక్కువగా చేస్తారు. తలపెట్టిన కార్యాలు కొంతవరకు పూర్తి అవుతాయి. ప్రయాణాలలో విఘ్నాలు. ఇంటిలో పోరాటాలు. విద్యా విషయాలు, వ్యాపారాలు అనుకూలించవు. శత్రువులవల్ల చికాకులు. దాయాదులతో తక్కువ అనుకూలత. 6, 11 తేదీలు అనుకూలం.

స్త్రీలకు భయం భయంగా ఉంటుంది. శత్రువులవల్ల ఇబ్బందులు. ఉద్యోగ వ్యవహారాలు అనుకూలించవు. విద్యార్థులకు డబ్బు ఇబ్బంది ఉండదు. విద్యా విషయాలు ఎక్కువ అనుకూలంగా ఉండవు.

## కుంభం

ఆరోగ్యం బాగుంటుంది. ధన లాభం ఎక్కువ ఉండదు. పుత్రులతో సౌఖ్యం సామాన్యం. రాజకీయాలు అనుకూలతని చూపుతాయి. ఇంట్లో పోరు. అధికారులతో కలహాలు. బంధువులవల్ల ఇబ్బందులు. శత్రుపీడ. కృషి ఎక్కువగా ఫలించదు. వాహన లాభం. ప్రయాణ సౌకర్యం. ఖర్చులు. 8, 9 తేదీలు అనుకూలిస్తాయి.

స్త్రీలకు ఆనందప్రదమైన కాలం. సంతాన వృద్ధి. వ్యాపారాలు కలిసిరావు. ఉద్యోగాలు అనుకున్నంత బాగా ఉండవు.

విద్యార్థులు ధన విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. విద్యా విషయంలో అదృష్టం ఎక్కువగా కలిసిరాదు.

## మీనం

ధన లాభం. ఐశ్వర్యం. అనుకున్న పనులు పూర్తి అవుతాయి. పుత్రులవల్ల సుఖం. ప్రయాణాల్లో విఘ్నాలు కలుగుతాయి. దుర్మార్గుల సహవాసం చిక్కులు కలిగిస్తుంది. వ్యాపారాలు ఎక్కువ అనుకూలంగా ఉండవు. ఉద్యోగాలు, సాంఘిక సేవ లాభంగా ఉంటాయి. తలనొప్పి, స్వల్ప అనారోగ్యం. 6, 7, 10 తేదీలు అనుకూలం.

స్త్రీలకు బంధువులలో గౌరవం. విద్యాగోష్ఠి. సాహిత్య సేవ ఉంటాయి. ఉద్యోగాలు అనుకూలంగా ఉంటాయి. విద్యార్థులకు డబ్బు ఇబ్బంది ఉండదు. విద్యా విషయంలో చిక్కులు, శ్రమ.

మాడపాటి కృష్ణమూర్తి